సీఎం పర్యటన ఏర్పాట్లు పక్కాగా చేయాలి

మన తెలంగాణ / సిరిసిల్ల ప్రతినిధి : పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయడానికి సిరిసిల్లకు ఈనెల 30న సిఎం రేవంత్‌రెడ్డి వస్తున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పక్కాగా చేయాలని కలెక్టర్ గరిమ అగర్వాల్ అన్నారు. సోమవారం అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిఎం వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం రగుడు బైపాస్ వద్ద పబ్లిక్ మీటింగ్ నిర్వహించనున్నారన్నారు.పోలీస్ అధికారులు హెలీ ప్యాడ్,పబ్లిక్ మీటింగ్ స్థలంలో బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ. భద్రతా చర్యలు పకడ్బందీగా చేయాలన్నారు.ఈఈ ఆర్‌అండ్‌బి హెలీప్యాడ్, సభస్థలం వద్ద స్టేజ్, పార్కింగ్ ఏర్పాట్లు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలన్నారు.మున్సిపల్ కమీషనర్లు,జిల్లా పంచాయతీ అధికారి పారిశుధ్యపనులు, తాగునీటి సరఫరా ఏర్పాట్లు చేయాలన్నారు.ఎన్‌పిడిసిఎల్ అధికారులు విద్యుత్ సరఫరా తదితర ఏర్పాట్లు చేయాలన్నారు.ప్రోటోకాల్ ప్రకారం అన్ని పనులు గడువులోగా ఆయా శాఖల అధికారులు పూర్తి చేయాలన్నారు. టెలికాన్ఫరెన్స్‌లో ఎస్‌పి,డిఆర్‌ఓ, ఆర్‌డిఓలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

కిమ్స్‌లో ప్రపంచ పర్యాటక దినోత్సవం

మన తెలంగాణ/కరీంనగర్ ఎడ్యుకేషన్: ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 27 న ప్రపంచ పర్యాటక దినోత్సవం ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించబడు తుంది. అంతర్జాతీయ సమాజంలో పర్యాటక రంగం ప్రాధాన్యతను వివరించడానికి, దాని ద్వారా లభించే సామాజిక, సాంస్కృతిక, రాజకీయ, ఆర్థిక విలువలను ప్రపంచానికి చాటి చెప్పడానికి ఐ.రా.స. కి చెందిన వరల్డ్ టూరిజం ఆర్గనైజేషన్ ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తుందని కిమ్స్ విద్యా సంస్థల చైర్మెన్ డాక్టర్ పి రవీందర్ రావు హోటల్ మేనేజ్ మెంట్ కళాశాలలో ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దే శించి మాట్లాడారు. కిమ్స్ హోటల్ మేనేజ్ మెంట్ కళాశాల లో ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యమంలో ప్రిన్సిపాల్ గౌతమ్, ఫ్యాకల్టీ జితేందర్ రెడ్డి, సతీష్, సాయిబాబ, రాము చంద్రకళ, అరుణ్ , కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

శతరంజీ చేనేత సహకార సంఘం వార్షికోత్సవం

మన తెలంగాణ / జమ్మికుంట : జమ్మికుంట పట్టణంలోని శతరంజీ చేనేత పారిశ్రామిక సహకార, ఉత్పత్తి, విక్రయ సంఘం లిమిటెడ్ 75 వ వార్షికోత్సవ, 86 వ సాధారణ సమావేశం సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ ఛైర్మెన్ మోలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) మాట్లాడుతూ చేనేత సహకార సంఘం సభ్యులకు ఇప్పటివరకు ఏ నాయకులు ఏమి చెప్పిన తాను మున్సిపల్ ఛైర్మెన్ గా ఉన్నంత కాలం చేనేత కార్మికుల వెన్నంటి ఉంటానని అన్నారు.రాజకీయ నాయకులు కేవలం ఎన్నికల సమయంలోనే పార్టీల పేరు చెప్పుకోవాలని ఎన్నికల అనంతరం ప్రజా, కార్మికుల సంక్షేమం కోసం రాజకీయాలను వదిలి వారి క్షేమం కోసం కలిసి పనిచేయాలని అన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం రాజకీయాలు వదిలి అన్ని పార్టీల నాయకులు కలిసి పని చేసి వారికి సమాజంలో సరైన గుర్తింపు వచ్చే విధంగా ఉండాలని ఛైర్మెన్ ప్రశాంత్ కుమార్ సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ చుంచు రమాదేవి, చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు ఉడుత రమేష్, నాయకులు ప్రవీణ్, మహాసభ ప్రారంభకులు రామారావు, రాజేందర్, మల్లయ్య, శ్రీనివాస్, దామోదర, రాజమౌళి, సరోజన, సంధ్యారాణి పాల్గొన్నారు.

యూరియా ఇబ్బందులను తొలగిస్తాం

మన తెలంగాణ / కోనరావుపేట : రైతులకు సకాలంలో యూరియాతోపాటు రుణాలు అందించి ఎలాంటి ఇబ్బంధి కలుగకుండా చూస్తామని కొలనూరు సింగిల్ విండో చైర్మన్ బొమ్మెన భాస్కర్ రావు అన్నారు. సోమవారం నిర్వహించిన సింగిల్ విండో సర్వసభ్యసమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుల ముంగిటకు సింగిల్ విండో సేవలు అందిస్తూ కష్టాలను లేకుండా చేస్తామన్నారు.వచ్చే కొనుగోలు కేంద్రాల్లో రైతులకు త్వరిత గతిన కొనుగోలు చేసి తూకాల్లో తరుగులేకుండా సింగిల్ విండో కృషి చేస్తుందన్నారు. అన్ని గ్రామాల్లో కల్లాలు ఏర్పాటు చేస్తున్నామని, ఆయా గ్రామాల సర్పంచులు సహకరించాలన్నారు. కొత్త సభ్యత్వాలు ఇచ్చే ప్రతిపాదన ఉందన్నారు. ఏఎంసి చైర్మన్ ఎల్లయ్య మాట్లాడుతూ నూతన పాలక వర్గానికి సమస్యలున్నాయని వాటిని పరిష్కరించుకోవాలన్నారు. సీరియల్ ప్రకారం ధాన్యం కొనుగోలు చేయాలని గతంలో మాదిరిగా పొరపాట్లు జరుగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు తిరుపతి, గణేష్, గంగయ్య, బాపురెడ్డి, సర్పంచులు అరవిందరావు, భూషణం తదితరులు పాల్గొన్నారు.

కోతుల దాడిలో వృద్ధురాలికి గాయాలు

మన తెలంగాణ / కోనరావుపేట : మండలంలోని నిమ్మపల్లికి చెందిన ఎరుకల భూదవ్వ (70) సోమవారం కోతుల దాడిలో గాయపడింది. ఆమె పరిస్థితి విషమంగా ఉండటంతో ఉత్తమ చికిత్సకోసం సిరిసిల్ల జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. సోమవారం ఇంటివద్ద ఉన్న భూదవ్వపై కోతులు దాడి చేసి తీవ్రంగా గాయపర్చాయి. దాంతో ఆమె స్పృహకోల్పోయింది. ఇంట్లో వారు గమనించి కోనరావుపేట ఆసుపత్రికి తరలించగా వారు ఉత్తమ చికిత్స కోసం జిల్లా కేంద్ర ఆసుపత్రికి రెఫర్ చేయడంతో ఆమెను సిరిసిల్లకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం భూదవ్వ ఆరోగ్యం నిలకడగా ఉంది.

రోడ్డు ప్రమాదంలో

విద్యుత్ శాఖ జూనియర్ అసిస్టెంట్ మృతి

మన తెలంగాణ /ఇబ్రహీంపట్నం : జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం స్టేషన్ పరిధిలోని బండలింగాపూర్ గ్రామానికి చెందిన, మెట్‌పల్లి విద్యుత్ శాఖ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న బోయినిపల్లి అశోక్ (44) రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు ఎస్ ఐ జి నవీన్ కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు ఆదివారం సాయంత్రం బండలింగాపూర్ సబ్‌స్టేషన్ సమీపంలో ఎదురుగా వస్తున్న బజాజ్ పల్సర్ బైక్‌ను ఢీకొనడంతో బైక్‌పై వెనుక కూర్చున్న అశోక్ రోడ్డుపై పడి తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం నిజామాబాద్‌లోని మెడికవర్ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. మృతుడి సోదరుడు శ్యామ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

మోడీ, అమిత్ షా కనుసన్నల్లో ఎన్నికల కమిషన్

మన తెలంగాణ/పెద్దపల్లిప్రతినిధి: ఏఐసీసీ, టీపీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ముందు కేంద్ర ఎన్నికల కమిషన్ తీరుకు నిరసనగా సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు జ్ఞానేశ్ కుమార్ దిష్టి బొమ్మను దహనం చేసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ విజయరమణారావు మాట్లాడుతూ, గతంలో పలుమార్లు అడ్డదారుల్లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ఈసారి సర్ ప్రోగ్రాం పేరిట తమకు అనుకూలంగా లేని ప్రాంతాల్లో ఓట్ల తొలగింపుకు కుట్ర చేస్తుందని అన్నారు. లోక్ సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఈ విషయమై ఎన్నికల కమిషన్ తీరును ఎన్నోసార్లు గతంలో నుండి ప్రస్తావించినప్పటికీ కమిషన్ పనితీరులో మార్పు రాలేదని అన్నారు. స్వయంగా ఎన్నికల చీఫ్ కమిషనర్ వ్యవహార శైలి గురించి తోటి కమిషనర్లు వెల్లడించడంతో రాహుల్ గాంధీ గారి విమర్శలు నిజమైనవని దేశం గుర్తించిందన్నారు. ఎన్నికల చీఫ్ కమిషనర్ చర్యల వల్ల దేశంలో 13 కోట్ల ఓట్లు గల్లంతు అయ్యే పరిస్థితి నెలకొందని ప్రభుత్వ విప్ విజయరమణ రావు విమర్శించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య, మున్సిపల్ చైర్మన్ లు నూగిళ్ల మల్లయ్య, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ లు కూర మల్లారెడ్డి, డైరెక్టర్లు, సింగిల్ విండో చైర్మన్ లు ముత్యాల నరేష్, డైరెక్టర్ లు, పట్టణ కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచ్ లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరోగ్యకరమైన జీవితానికి పునాదులు వేయండి

మన తెలంగాణ/మంచిర్యాల ప్రతినిధి: మాదక ద్రవ్యాలకు, డ్రగ్స్ కు నో చెప్పాలని, ఆరోగ్యకరమైన జీవితానికి పునాదులు వేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నరేందర్ రాథోడ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ బాలుర పాఠశాలలో మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు పిలుపు నిచ్చారు. వైద్య ఆరోగ్య అధికారి నరేందర్ రాథోడ్, అదనపు ఆర్యోగ అధికారి సుదాకర్‌నాయక్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అనిల్, మాస్ మిడియా అధికారి వెంకటేశ్వర్, అల్లాడి శ్రీనివాస్, సిహెచ్ వోలు తదితరులు పాల్గోన్నారు.

అల్ఫోర్స్ విద్యార్థికి రాష్ట్రస్థాయి చెస్ పోటీల్లో

ద్వితీయ స్థానం, రన్నరప్ ట్రోఫీ

మన తెలంగాణ/కరీంనగర్ రూరల్: చెస్ క్రీడకు ప్రత్యేకత ఉన్నదని , చెస్ ఆడడం ద్వారా విద్యార్థులకు సృజనాత్మకతతో పాటు చక్కటి ఆలోచన విధానం పెరుగుతుందని తద్వారా ఇతరుల కంటే పై చేయి సాధించవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలకు చెందినటువంటి విద్యార్థికి రాష్ట్రస్థాయి చెస్ పోటీలలో ద్వితీయ స్థానం రావడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని ప్రధానంగా వారికి ఎదురైనటువంటి ఒత్తిడి నుండి ఉపశమనం కలిగించడమే కాకుండా ఇతరులతో సత్సంబంధాలు పెంపొందించడానికి ప్రధానంగా సోదరభావాన్ని వ్యాప్తి చేయడానికి క్రీడలు చాలా ఉపయోగపడతాయని చెప్పారు. ఈ క్రమంలో హైదరాబాద్లోని ఒక ప్రైవేటు వేడుక మందిరంలో తెలంగాణ స్టేట్ చెస్ అసోసియేషన్ ఈనెల 18 నుండి 20 వరకు వారు నిర్వహించినటువంటి రాష్ట్రస్థాయి చెస్ పోటీలలో పాఠశాలకు చెందినటువంటి జి.శివాస్, 8వ తరగతి, అండర్ 15 బాలుర విభాగంలో రాష్ట్రస్థాయి ద్వితీయ స్థానంతో పాటు రజత పతకాన్ని గెల్చుకున్నాడని హర్షం వ్యక్తం చేస్తూ విజేతకు పుష్పగుచ్ఛాన్ని అందజేసి భవిష్యత్తులోనూ ఇదే విజయం కొనసాగించాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దొంగతుర్తిలో వృద్ధుడి సజీవ దహనం

మన తెలంగాణ/ ధర్మారం: అనారోగ్య సమస్యలతో పాటు, ఒంటరి జీవితంతో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పు అంటించుకోని ఒకరు సజీవ దహనానికి పాల్పడిన సంఘటన దొంగతూర్తిలో తీవ్ర విషాదం నింపింది. సంఘటనకు సంబంధించి ధర్మారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ధర్మారం మండలం దొంగతుర్తి గ్రామానికి చెందిన జుంజుపల్లి నారాయణ (60) భవన నిర్మాణ కార్మికుడిగా పని చేస్తున్నాడు. గత కొద్ది సంవత్సరాల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయాలు కావడం, అప్పటినుండి అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఉండడంతో పాటు, భార్య గత 15 సంవత్సరాలుగా దూరంగా ఉంటుండడంతో తీవ్ర మనస్తాపంతో జీవితంపై విరక్తి చెంది సోమవారం నాడు ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో శరీరంపై పెట్రోల్ పోసుకొని నిప్పు అంటించుకోగా మంటలతో అరుస్తు సజీవ దహనం అయ్యాడు. సంఘటన జరిగిన సమయంలో కుటుంబ సభ్యులు ఎవరు ఇంట్లో లేక పోవడంతో పూర్తిగా కాలి పోయి నారాయణ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు నారాయణకు భార్య, ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు. సమాచారం అందగానే ధర్మారం ఎస్ ఐ ఎంబడి శ్రీకాంత్ సంఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం పంపించారు. నారాయణ మృతితో దొంగతుర్తి లో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ ఎంబడి శ్రీకాంత్ తెలిపారు.

రోడ్డు ప్రమాద స్థలాన్ని పరిశీలించిన పోలీస్ కమిషనర్

మన తెలంగాణ/మంచిర్యాల ప్రతినిధి: రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్ సీసీసీ నస్పూర్ జాతీయ రహదారిపై సోమవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాద స్థలాన్ని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డీసీపీ భాస్కర్, ఏసీపీ ఆర్. ప్రకాష్‌తో కలిసి పరిశీలించారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు, ఘటనకు సంబంధించిన వివరాలను స్థానిక పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు. రహదారి పరిస్థితులు, డివైడర్‌లోని ఖాళీ ప్రదేశాలను పరిశీలించారు. నస్పూర్ గేట్ సమీపంలో ఆటో రాంగ్ రూట్‌లో వెళ్లడంతో ఎదురుగా వచ్చిన టిప్పర్ ఢీకొన్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఈ ఘటనలో నలుగురు మహిళలు మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. సీసీటీవీ దృశ్యాలను పరిశీలించినట్లు సీపీ తెలిపారు. డివైడర్‌లోని ఖాళీ ప్రదేశం ద్వారా వాహనాలు అక్రమంగా మలుపులు తిరిగే అవకాశం ఉన్నట్లు గుర్తించామని, దానిని మూసివేయడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టేందుకు సంబంధిత శాఖలకు ప్రతిపాదనలు పంపుతామని చెప్పారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా పోలీసు శాఖ సహకరిస్తోందన్నారు.

కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన

మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

మన తెలంగాణ/పెద్దపల్లి ప్రతినిధి : బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని హైదరాబాద్‌లోని వారి నివాసంలో పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి నియోజకవర్గానికి సంబంధించిన పలు ముఖ్య అంశాలతో పాటు, నియోజకవర్గంలోని ప్రజా సమస్యలు, ప్రస్తుత రాజకీయ పరిణామాలు, పార్టీ కార్యకలాపాలపై కేటీఆర్ తో చర్చించారు. అలాగే పార్టీని మరింత బలోపేతం చేయడం, ప్రజలకు అందుబాటులో ఉ ంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం తదితర అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు.

పత్తేం శ్రీనివాస్‌కు స్వర్ణనంది అవార్డు

మన తెలంగాణ/ చిగురుమామిడి: కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త, జర్నలిస్టు పత్తేం శ్రీనివాస్‌కు స్వర్ణానంది ఉత్తమ సామాజిక కార్యకర్త పురస్కారం లభించింది. మెగా హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఈవెంట్‌లో ఫౌండేషన్ నిర్వాహకులు పి. శిరీష రెడ్డి తదితరుల చేతుల మీదుగా శ్రీనివాస్ అవార్డును అందుకున్నారు.గత 26 ఏళ్లుగా ఆయన సామాజిక సేవలో కొనసాగుతున్నారు. 2001లో ఎన్ఎస్ఎస్ ద్వారా శ్రమదానం, పచ్చదనం కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు హెచ్ఐవి, ఎయిడ్స్‌పై ప్రజల్లో అవగాహన కల్పించారు. చైతన్య యూత్ అసోసియేషన్ ద్వారా గ్రామ, మండల, జిల్లా స్థాయిలో పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణ ఉద్యమంలోనూ చురుకుగా పాల్గొన్నారు.లీడ్ ఇండియా ఫౌండేషన్ ద్వారా యువతకు మార్గనిర్దేశం చేయడంతో పాటు, నిరుపేదలకు ఉచిత వైద్యం, నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ అందించేందుకు కృషి చేశారు. ఆయన ప్రస్తుతం చిగురుమామిడిలో జనంసాక్షి రిపోర్టర్‌గా పనిచేస్తున్నారు. అవార్డు రావడంపై మండల ప్రజలు, యువత అభినందనలు తెలిపారు.

SMFG ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీస్ చిరునామా : 11వ అంతస్తు, సి వింగ్, ఎంబిపి 247, లాల్ బహదూర్ శాస్త్రి మార్గ్, గాంధీ నగర్, విక్రోలి (పశ్చిమ), ముంబై, మహారాష్ట్ర - 400083.

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1) క్రింద)

[illegible]

తేది: 29.09.2026
ప్రదేశం: కరీంనగర్
సం/- అధీకృత అధికారి,
SMFG ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్

केनरा बैंक కెనరా బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)

కోరమంగల లేఅవుట్ బ్రాంచ్
పి.ఐ.నెం. 3421, నెం. 348, 100 ఫీట్ రోడ్, 4వ బ్లాక్, సెయింట్ జాన్ మెడికల్ కాలేజ్ పోస్ట్, కోరమంగల లేఅవుట్, ఫోన్: 9483520885
E-mail: cb0885@canarabank.com

స్వాధీనతా ప్రకటన (సెక్షన్ 13(4)) (స్థిరాస్తి కొరకు)

[illegible] తేది: 10.07.2026 [illegible] రూ.2,46,82,167.72 [illegible] 24 సెప్టెంబర్, 2026 [illegible] తేది : 24.09.2026 నాటికి రూ.2,51,56,388.72 [illegible]

స్థిరాస్తి వివరణ :

[illegible]

CERSAI ID: 400086134649

తేది: 28.09.2026
ప్రదేశము: కరీంనగర్
సం/- అధీకృత అధికారి
కెనరా బ్యాంక్

HDB FINANCIAL SERVICES

హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్ : రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్ - 09.
బ్రాంచ్ చిరునామా : శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇ.నెం. 1-8-616,
1, ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ - 500016.

వేలం అమ్మకం నోటీసు సహిత ఇ.-వేలం అమ్మకపు ప్రకటన

(SARFAESI యాక్ట్, 2002లోని రూల్ 9(1)తో చదవబడు రూల్ 8(6) క్రింద) (రుణగ్రహీత/సహ-దరఖాస్తుదారు/సాధారణ ప్రజానీకానికి)

[illegible]

రిజర్వు ధర	బయానా	బిడ్డు పెంపుదల మొత్తం	వేలం తేది & సమయం	బయానాకు ఆఖరి తేది & సమయం
రూ. 1,29,32,280/-	రూ. 12,93,228/-	రూ. 1,00,000/-	16-10-2026 ఉ. 11 గం.ల నుండి మ. 12.00 గం.ల వరకు	15-10-2026 సా. 06.00 గం.ల వరకు

టెండర్-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు:

[illegible] https://www.bankeauctions.com [illegible] support@bankeauctions.com, [illegible] 124-4302020/21/22/23, 7291981124 / 1125 / 1126, [illegible] sales@bankeauctions.com, 7291981124 [illegible]

ప్రదేశం: హైదరాబాద్, తేది: 28.09.2026
సం/- అధీకృత అధికారి, మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్